ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.08.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కార్పోరేట్ , ప్రైవేటు ఆసుపత్రులు పేద , మధ్య తరగతి ప్రజలనుంచి అధిక డబ్బులు వసూలు చేయకుండా ప్రజలకు శస్త్రచికిత్సలు చేయాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

2. రాష్టవ్యాప్తంగా డెంగీ కేసులు , దానికి సంబంధించిన మరణాలు పెరుగుతున్నాయని , వెంటనే ఆరోగ్య ఎమర్జెన్సీ ప్రకటించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామరావు ప్రభుత్వాన్ని కోరారు.

3. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ , ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

4. రాష్ట్రంలో నేటి నుంచి నాలుగు రోజుల పాటు ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నేడు పలు జిల్లాలకు పసుపు హెచ్చరిక జారీ చేసింది.

**స్పీకర్-కంటి పరీక్షలు**

సంవత్సరానికి ఒకసారి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కంటి పరీక్ష చేయించుకోవాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. కార్పోరేట్ , ప్రైవేటు ఆసుపత్రులు పేద , మధ్య తరగతి ప్రజలకు అధిక డబ్బులు వసూలు చేయకుండా ప్రజలకు శస్త్ర చికిత్సలు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ హిమాయత్ నగర్ లో నూతన కంటి ఆసుపత్రిని స్పీకర్ ఈ ఉదయం ప్రారభించారు. అత్యాధునికమైన సౌకర్యాలతో ఇలాంటి కంటి ఆసుపత్రి కేంద్రాన్ని హైదరాబాద్ నగరంలో స్థాపించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ కు వైద్యులు

కంటి పరీక్షలు చేశారు. ప్రస్తుతం జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో ఆరోగ్య భద్రత చర్యలు తీసుకోవడంతో పాటు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆహార పంటలలో విషపూరితమైన ఎరువులను వాడటం వల్ల, ప్రజలు రోగాల బారిన పడుతున్నారని స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు.

(పీటీసీ, హైదరాబాద్)

**డెంగీ కేసులు-కేటీఆర్**

రాష్ట్రంలో డెంగీ కేసులు , దానికి సంబంధించిన మరణాలు పెరుగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామరావు అన్నారు. రాష్ట్రంలో డెంగీ మరణాలు లేవని ప్రభుత్వం చెబుతుందని, కానీ వార్తా పత్రికల్లో మాత్రం ఒక్కరోజులో ఐదుగురు డెంగీతో చనిపోయినట్లు కథనాలు వస్తున్నాయన్నారు. డెంగీతో మరో ముగ్గురు చనిపోయినట్లు ఈ రోజు కూడా పత్రికల్లో కథనాలు వచ్చాయని అన్నారు. ఈ సమాచారాన్ని ఎందుకు దాచిపెడుతున్నారని తారక రామారావు సామాజిక మాధ్యమం ఎక్స్ లో ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా మందులు లేవని , చాలా ఆసుపత్రుల్లో ఒక్కో బెడ్‌పై నలుగురు ఉండి చికిత్స తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితిని సీరియస్‌గా పరిగణించి, రాష్ట్రంలో ఆరోగ్య ఎమర్జెన్సీ ప్రకటించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి విజ్ఞప్తి చేశారు.

డెస్క్

**హైదరాబాద్-మాదక ద్రవ్యాలు**

హైదరాబాద్ బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎనిమిదిన్నర కిలోల ఎఫిటమిన్ మాదకద్రవ్యాన్ని నార్కోటిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు ఎనిమిదిన్నర కోట్ల రూపాయలు ఉంటుందని పోలీసుల అంచనా . ఈ మాదకద్రవ్యాలు

విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి , మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

(పీటీసీ, హైదరాబాద్)

**జన్మాష్టమి- గవర్నర్, సీఎం**

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు. హైదరాబాద్ నగరంతో పాటు పలు ఇస్కాన్ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. కృష్ణాష్టమి సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ కృష్ణ భగవానుని బోధనలు కాలాతీతమైనవని , ఆయన సందేశం ధర్మమార్గంలో నడిపిస్తూ.. నిజాయతీ, చిత్తశుద్ధి, భక్తితో జీవించేలా ప్రేరేపిస్తుందని గవర్నర్ తన సందేశంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మానవ జీవితంలో 'గీత' బోధనలు ప్రభావశీలమైనవనీ, మానవుడి ప్రతి దశలోనూ కృష్ణ భగవానుడు కొలువై ఉంటారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆ శ్రీకృష్ణ భగవానుడి కృపా కటాక్షాలు ప్రజలందరికీ అందాలని ప్రార్థిస్తున్నట్లు తన సందేశంలో పేర్కొన్నారు.

(డెస్క్)

**జన్మాష్టమి-వేములవాడ**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా , ప్రసిద్ధ శైవ క్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు , వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. అన్ని వైష్ణవ ఆలయాల్లో శ్రీ కృష్ణాష్టమి నేపథ్యంలో పంచోపనిషత్ ద్వారా అభిషేక అర్చన పూజ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చేశారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల)

**పెన్షన్ స్కీం- రియాక్షన్స్**

కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన ఏకీక్రుత పెన్షన్ పథకం (యూపీఎస్) పట్ల దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు . దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు పద్మనాభం దీకొండ , ప్రజా సంబంధాల అధికారి షర్మిలఆకాశవాణితో మాట్లాడుతూ..

BYTES

**ఎంఎస్ఎం**

**2008 డీఎస్సీ అభ్యర్థుల ధర్నా**

హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు 2008 డీఎస్సీ బాధితులు నిరసన చేపట్టారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి ఈ ఉదయాన్నే తరలివచ్చిన డీఎస్సీ బాధితులు.. ముఖ్యమంత్రి ఇంటి ముందు శాంతియుతంగా నిరసనకు దిగారు. ఫిబ్రవరిలో క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం మేరకు తమకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని విన్నవించారు.

(HYD-PTC)

**నిర్మల్ –పారిశుద్ధ్య కార్మికుల ధర్నా**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఈరోజు పారిశుద్ధ్య కార్మికులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. తమకు రావాల్సిన మూడు నెలల జీతాలతో పాటు పీఎఫ్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే రేపటి నుంచి ధర్నా చేస్తామని అధికారుల ను హెచ్చరించారు. వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ తలకుమించిన భారంగా మారిందన్నారు. అధికారులు స్పందించి వెంటనే తమకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని వేడుకున్నారు.

(పీటీసీ, నిర్మల్)

వాతావరణం

ఉపరితల ద్రోణి, చురుకు కదులుతున్న నైరుతి రుతుపవనాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి నాలుగు రోజుల పాటు ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. నేడు నిజామాబాద్ , నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం , వికారాబాద్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్ , మంచిర్యాల, ఖమ్మం, సంగారెడ్డి, వనపర్తి, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలకు కురవొచ్చని అంచనా వేసింది.. ఈ మేరకు ఆయా జిల్లాలకు పసుపు హెచ్చరిక చేసింది. మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురవొచ్చని వాతావరణశాఖ అధికారులు అంచనా వేశారు. కాగా, నిన్న పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి.

(డెస్క్)

**సిరిసిల్ల-వర్షం**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి భారీ వర్షం కురిసింది. జిల్లాలోని గంభీరావుపేటలో అత్య ధికంగా 24.8 మిల్లీ మీటర్లు పడింది. చందుర్తిలో 15.6, బోయినపల్లిలో 10.6, వేముల వాడలో 15.9, సిరిసిల్లలో 18.3, కోనరావుపే టలో 15.1, ముస్తాబాద్ లో 23.1 మిల్లీమీటర్లు కురిసిందని అధికారులు తెలిపారు

(పిటిసి, రాజన్న సిరిసిల్ల)

**మంచిర్యాల-వర్షం**

మంచిర్యాల జిల్లాలో నిన్న పలుచోట్ల విస్తారంగా వర్షాలు కురిసాయి. కాసిపేట మండలం కొండాపూర్లో అత్యధికంగా 54.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా జన్నారంలో 39.5 మిల్లీ మీటర్లు, కన్నెపల్లి మండలంలో 39.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

(పిటిసి, మంచిర్యాల)